క్లుప్తంగా

సీపీఐలో చేరికలు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

నేరేడుచర్ల : పట్టణంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బుధవారం సీపీఐలో చేరారు. వారికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, మండల కార్యదర్శి సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లక్ష్మి, సత్యం, శ్రీను, ఉదర వెంకన్న, నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ



క్రైస్తవులకు దుస్తులు అందజేస్తున్న పాస్టర్ యేసయ్య

కోదాడఅర్బన్ : కోదాడ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవులకు ప్రభుత్వం నుంచి మంజూరైన క్రిస్మస్ దుస్తులు, దుప్పట్లను బుధవారం పాస్టర్ వి యేషయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ మైనార్టీ సభ్యురాలు వంటిపాక జానకియేసయ్య, మోసజ్, స్వరూప్, దీపిక, ప్రవళిక, సునీత, విజయ, శ్రీకాంత్, మీరాబీ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

శివముక్కోటి ఆరుద్రోత్సవం



పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శివముక్కోటి ఆరుద్రోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, అన్నాభిషేకం, రుద్రహోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షా స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మకు ఎస్టీయూ నాయకుల నివాళి



సీతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు తల్లి సీతమ్మ (64) బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతరెడ్డి, సదానందగౌడ్, రాష్ట్ర నాయకుడు కెవీన్‌మూర్తి, నల్గొండ, యాద్రాద్రి జిల్లాల అధ్యక్షులు వీరరాఘవులు, రమేష్, గరిడేపల్లి ఎంఈఓ చత్రునాయక్, కేవీ సత్యనారాయణ, కొండా వెంకయ్య, గుండు ఆదినారాయణ, ఆర్ శ్రీనివాస్, అంజన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పాపారావు, కొండా ధనమూర్తి, శ్రీను, అంజయ్య, మంద పుల్లయ్య, రామనర్సయ్య, ఎలగొండ శ్రీను, సురగాని లింగయ్య, రామాంజనేయులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



ఎన్‌సీఎల్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పరిశ్రమ ప్రెసిడెంట్ చక్రధర్

మఠంపల్లి : ప్రతిఒక్కరూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ ప్రెసిడెంట్ చక్రధర్ కోరారు. బుధవారం స్థానిక పరిశ్రమలోని ఆర్ఆర్ వైద్యశాల, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పరిశ్రమ వైద్యాధికారి జె.శ్రీహరిరావు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, యువకులు స్వచ్ఛందంగా చేసిన 100 రక్తం యూనిట్లను నల్గొండ, సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలలకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు రఘువర్మ, దస్తగిరిరెడ్డి, వైద్యులు నజీర్, ప్రవీణ్, అశోక్, ప్రశాంత్, ఎన్‌సీఎల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరాజు, శ్రీనివాసాచార్యులు, డాక్టర్ అనూషా, సతీష్, కిరణ్, విజయ్, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి



నడిగూడెం : మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

నడిగూడెం : అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అవినీతికి తావు లేకుండా పేదలకు సంక్షేమ పథకాలను అందజేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులకు గాను పెండింగ్ బిల్లులు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిగా అమలు చేస్తామన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికి సన్మానించారు. మండల సభ ప్రారంభ సమయంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ బాణాల కవిత, ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

కోదాడఅర్బన్ : కోదాడ వాసవీ క్లబ్ సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన వాసవీక్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40 సిమెంట్ వీధి బెంచీలను ఆమె మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ సేవకై వాసవీక్లబ్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, పందిరి నాగిరెడ్డి, వాసవీ క్లబ్ ప్రతినిధులు ఎస్ఎస్‌రావు, రాయపూడి వెంకటనారాయణ, మీలా సత్యనారాయణ, వెంపటి వెంకటేశ్వరరావు, పైడిమర్రి సత్యబాబు, ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవనాల నిర్మాణానికి సహకరించాలి



కోదాడ : ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు

కోదాడ : కోదాడలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి సహకరించాలని కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు కోదాడ ఎమ్మెల్యే పద్మావతిని కోరారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన పద్మావతిని బుధవారం బార్ అసోసియేషన్ సభ్యులు ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడలో నూతన కోర్టు భవనానికి గతంలో నిధులు మంజూరయ్యాయని, నూతన ప్రభుత్వం వెంటనే భవన పనులు ప్రారంభించేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాగార్జున, గాలి శ్రీనివాస్‌నాయుడు, లక్ష్మీనారాయణరెడ్డి, పగడాల రాంచంద్రారెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, చల్లా కొండల్‌రెడ్డి, వీరభద్రారావు, గట్ల నర్సింహారావు, సీతారామరాజు, షాష, శ్రీధర్, చలం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతికి సన్మానం

నడిగూడెం : కోదాడ ఎమ్మెల్యేగా నలమాద పద్మావతి గెలుపొందిన తర్వాత తొలిసారిగా నడిగూడెంకు వచ్చిన సందర్భంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ సహాయం అందిస్తా

కోదాడ: ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. కోదాడ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆమె ఆవిష్కరించారు. కోదాడలో ప్రజాప్రభుత్వం వచ్చిందని, ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ది శేషు, చకిలం వెంకటేశ్వరరావు, వజ్రాల శంకర్, మల్లెం ప్రకాశ్, షేక్ అబ్దుల్, నాగుల్‌మీరా, నాగేశ్వరరావు, గంధం సోమశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



కోదాడఅర్బన్ : బెంచీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి, చందర్‌రావు, తదితరులు

మహనీయుల జీవిత చరిత్ర తెలపాలి



నేరేడుచర్ల : గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వాసవీ క్లబ్ గవర్నర్ వంగవీటి వెంకటగురుమూర్తి



కోదాడరూరల్ : ప్రాథమిక పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన మహనీయుల జీవిత చరిత్రపై నేటి తరం విద్యార్థులకు అవగాహన కల్పించాలని వాసవీ క్లబ్ గవర్నర్ గురుమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నిరుపేద విద్యార్థులకు విద్యాభివృద్ధి పథకం కింద ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులలకు స్టడీ చైర్‌లతో పాటు 10వ తరగతి పరీక్షల్లో 10/10 సాధించిన వారికి రూ.2 వేల, సిల్వర్ కాయిన్‌లను అందిస్తామని క్లబ్ డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాస్‌రావు ప్రకటించారు. కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వర్‌రావు, పాలిశెట్టి సంధ్య, సభ్యులు అరుణ్‌కుమార్, నటరాజ్, గోపాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఓగ్గు రమేష్, ఉపాధ్యాయులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, నర్సకుమారి, శ్రీనివాస్‌రావు, విజయ, అన్నపూర్ణ, భూదేవమ్మ తదితరులు ఉన్నారు.

కొమరబండ ప్రాథమిక పాఠశాలలో..

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ ప్రాథమిక పాఠశాలలో వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని బుధవారం ప్రారంభించారు. విద్యార్థులు గాంధీ చూపిన సన్మార్గంలో ముందుకు వెళ్లాలని పలువురు అన్నారు. కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ వెంకటగురుమూర్తి, ఎంఈఓ సలీంషరీఫ్, లోకేష్, నవీన్‌కుమార్, సతీష్‌కుమార్, అనిల్‌కుమార్, శ్రీనివారావు, రామారావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి



మాట్లాడుతున్న పోషణబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్‌లో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సు సదుపాయం లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం హుజూర్‌నగర్ పట్టణానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలను రద్దు చేసిందని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్నన్న ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు కోల్పోతున్నారని, అధికారులు చొరవ చూపి గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఆటో కార్మికులు నష్టపోతున్నందున వారికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, చంతాల భిక్షం, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్‌నగర్‌రూరల్ : స్వామివార్లకు హారతి ఇస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : ఆలయంలో పూజలు చేస్తున్న పూజారులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో, టీచర్స్ కాలనీలో గల శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఆయా ఆలయాల్లో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలను పఠించి తిరుప్పావై సేవాకాలాన్ని శ్రావ్యంగా గానం చేశారు. సాయంత్రం గోదా, శ్రీకృష్ణ ఉత్సవమూర్తులను పల్లకీలో అధిష్టింపజేసి ఆలయ ప్రదక్షిణం గావించారు. కార్యక్రమంలో పూజారులు, అధికారులు, ధర్మకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో బుధవారం శ్రీగోదాదేవికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, పుణ్యాహవచనం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, సేవాకాలం, ఆళ్వార్లకు మంగళాశాసనం, పదకొండవ పాశురతాత్పర్యం కార్యక్రమాలతో పాటు స్వామివార్లకు పల్లకీసేవ, తీర్థప్రసాదగోష్టి, ఆరగింపు తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌కుమార్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : పానుగోడులోని వేణుగోపాలస్వామి ఆలయంలో..

పానుగోడులో..

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు గ్రామంలో గల శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జోగు సరోజనమ్మ, ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యుంజయశాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



ఆలయ అభివృద్ధి పనులపై ఏఈతో చర్చిస్తున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్ : రాజకీయలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని అమరవరంలో ఉన్న లింగమంతుల స్వామి దేవాలయాన్ని ఎంపీడీఓ లావణ్యతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో దేవాలయం వద్ద రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, మౌలిక వసతుల పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అమరవరం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సాయిరాం, ఎంపీటీసీ సైదమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు ఉన్నారు.

దాతల సహకారం.. మాలధారులకు అన్నదానం



కోదాడరూరల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దాత, నిర్వాహకులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న అయ్యప్ప దేవాలయంలో బుధవారం మాలధారులకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి తెలిపారు. పట్టణానికి చెందిన పొట్లూరి రవిబాబు ఆయన కుటుంబ సభ్యులతో పాటు కోళ్ల శ్రీనివాసరావు, శైలజ దంపతుల దాతృత్వంతో ఈ అన్నదానం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రామనాథం, గురుస్వాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో బుధవారం రిటైర్డ్ వార్డెన్ రాధాకృష్ణ కుటుంబ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 400 మంది మాలధారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాం సింగ్, రంగా, పట్టా నాగరాజు తదితరులు ఉన్నారు.

ఎనిమిది నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు

నడిగూడెం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న వర్కర్లకు గత ఎనిమిది నెలలుగా వేతనం చెల్లించడం లేదు. దీంతో తమ కుటుంబాలు గడవడం ఇబ్బందిగా ఉందని పలువురు గ్రామ పంచాయతీ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా గ్రామంలో వెట్టిచాకిరీ చేస్తున్నా తమకు చెల్లించాల్సిన వేతనం మాత్రం చెల్లించడలేదని, దీంతో అప్పులు చేసి తమ కుటుంబాలను సాకుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మండల అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన కరువైందన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు చెల్లించాల్సిన వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామ పంచాయతీ వర్కర్లు కోరుతున్నారు.

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ



మఠంపల్లి : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి



హుజూర్‌నగర్‌రూరల్ : మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ పట్టణంలో గురువారం నుంచి నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. దీని కోసం అన్ని వార్డుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పురప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చింతలపాలెం మండలంలో..

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు తహసీల్దార్, ఎంపీడీఓల ఆధ్వర్యంలో రెండు టీముల ద్వారా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జగదీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు హామీలకు సంబంధించి లబ్ధిదారులు గ్రామసభలలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లలో తమ దరఖాస్తులు ఇచ్చి రశీదు పొందాలని ఆయన కోరారు.

చిలుకూరు : మండలంలో గురువారం నుంచి ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య తెలిపారు. బుధవారం వారు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 28వ తేదీన ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, దూదియాతండా, జానకీనగర్ గ్రామాల్లో, 29వ తేదీన బేతవోలు, నారాయణపురం, పోలేనిగూడెం, సీత్లాతండా గ్రామాల్లో, 30వ తేదీన చిలుకూరు, కొండాపురం, మాధవగూడెం, సీతారాంపురం గ్రామాల్లో, 2వ తేదీన ఆర్లెగూడెం, జెర్రిపోతులగూడెం, కొమ్ముబండతండా, రామాపురం, 3వ తేదీన రామచంద్రానగర్‌లో గ్రామ సభలు ఉన్నట్లు తెలిపారు. ఈ సభల్లో ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల గ్రామ సభల్లో దరఖాస్తులు ఇవ్వని వారు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

నడిగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 28 నుంచి జనవరి 3 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.డి.ఇమామ్ బుధవారం విలేకరులకు తెలిపారు. 28న వల్లాపురం, తెల్లబల్లి, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, 29న రత్నవరం, సిరిపురం, శ్రీరంగాపురం, 30న కాగితరామచంద్రాపురం, నారాయణపురం, కరివిరాల, చెన్నకేశ్వాపురం, వచ్చే నెల 2న నడిగూడెం, వేణుగోపాలపురం, బృందావనపురం, 3న చాకిరాల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక గ్రామ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, హాజరవుతారని, సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

నేరేడుచర్ల : ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు నేరేడుచర్ల తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బుధవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవులను మినహాయించి ప్రజాపాలన కార్యక్రమం వారం రోజుల పాటు ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మఠంపల్లి : మండలంలో ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో ప్రజల నుంచి స్వీకరించే అభయహస్తం దరఖాస్తుల ప్రక్రియను అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతంగా చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్, జేడీఏ సంధ్యారాణి కోరారు. బుధవారం ఆమె స్థానిక మండల ప్రజాపరిషత్‌లో జరిగిన ప్రజాపాలన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ సభల నిర్వహణ, దరఖాస్తు ఫారాల పంపిణీ సక్రమంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మామిడి జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, డీటీ సత్యనారాయణ, ఏఓ శ్రీనివాస్, అధికారులు, కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని ఆమె తెలిపారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుల జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జతపరచాలని ఆమె సూచించారు. దరఖాస్తు కేంద్రాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈలు రవికాంత్, భిక్షం, కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, కౌంటర్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : గ్రామాల్లో గురువారం నుంచి నిర్వహించబోయే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వనజ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాల కోసం గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గురువారం కట్టవారిగూడెం, మంగాపురం, అబ్బిరెడ్డిగూడెం, వెంకట్రాంపురంలో గ్రామ సభలు, 29న కొత్తగూడెం, లచ్యాతండా, పానుగోడు, పరెడ్డిగూడెం, 30న రాయనిగూడెం, కాచవారిగూడెం, గానుగుబండ, అప్పన్నపేట, 2న కీతవారిగూడెం, రంగాపురం, గరిడేపల్లి, కొండాపురం, 3న రేగులగడ్డ తండా, తాళ్లమల్కాపురం, ఎల్బీనగర్, రామచంద్రాపురం, 4న కుత్బుషాపురం, చినగారకుంటతండా, గడ్డిపల్లి, మర్రికుంట, 5న సర్వారం, కాల్వపల్లి, గారకుంటతండా, లక్ష్మీపురం, 6న కొనాయిగూడెం, వెలిదండ, కల్మలచెరువు, సీత్లాతండా గ్రామాల్లో నిర్వహించే గ్రామసభల్లో ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలి

మేళ్లచెరువు : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. బుధవారం మేళ్లచెరువు మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుండు సైదులు, మర్ల కొండలు, నరసింహారావు, లక్ష్మీనర్సయ్య, సాంబయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

హుజూర్‌నగర్ : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మూడో వార్డులో గల వివిధ కాలనీల్లో రోడ్లకు ఇరువైపున గల పిచ్చి మొక్కలను తొలగించి, మురుగు కాలువల్లో పూడిక తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీక్.. తాగునీరు వృథా



పోలేనిగూడెంలో బురదమయంగా వీధి

చిలుకూరు : మండలంలోని పోలేనిగూడెం గ్రామంలో తాగునీటి పైపులైన్ లీక్ కావడంతో వీధులు బురదమయం అవుతున్నాయి. ఈవిషయాన్ని పలుమార్లు కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నీరు వీధుల్లో పారుతుండడంతో బజారులో నడిచే పరిస్థితి లేదని అంటున్నారు. మరికొన్ని వీధుల్లో మురుగు నీరు వీధుల్లో పారుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. వీధుల్లో నీరు నిలుస్తుండడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని చెబుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తాగునీటి పైపులైన్ లీక్ కాకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

కనులపండువగా అయ్యప్ప మండల పూజ



మండల పూజలో పాల్గొన్న భక్తులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని శబరినగర్‌లో గల శ్రీధర్మశాస్త అన్నదాన సేవా సమితి ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవాన్ని బుధవారం కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్, శ్రీధర్మశాస్త అన్నదాన సేవాసమితి అధ్యక్షుడు యర్రంశెట్టి ఉపేందర్, చిత్తలూరి కోటేశ్వరరావు దంపతులు అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలధారణ స్వాములకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో శ్రీధర్మశాస్త అన్నదాన సేవా సమితి నిర్వాహకులు వెంపటి పురుషోత్తం, అంతటి విజయ్, గురుస్వామి రాచకొండ దేవయ్య, రాచకొండ కృష్ణ, చీకూరి కృష్ణ, పిట్టల ఉపేందర్, శ్రీనాథ్, పాకల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.